క్లుప్తంగా

రాజకీయ లబ్ధి కోసమే..

సింగరేణి(కొత్తగూడెం): టీబీజీకేఎస్ నాయకులు గుర్తింపు సంఘంగా గుర్తింపు పోయిన తరువాత బొగ్గు గనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా దొంగదీక్షలు చేస్తున్నారని, తాడిచర్ల గనిని ప్రైవేట్‌కు అప్పజెప్పింది ఎవరని, రూ.25 లక్షలతో టెండర్ ఫారాలు కొని, రాజకీయ ఒత్తిడి మేరకు సింగరేణిపై ఒత్తిడి తెచ్చి టెండర్‌లో పాల్గొనకుండా చేసిందని ఎవరని, బీఎంఎస్, జేబీసీసీఐ సభ్యులు పి.మాధవ నాయక్ ప్రశ్నించారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక్కో యూనియన్ ఒక్కో విధంగా మాట్లాడి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు.

క్రీడా సామగ్రి పంపిణీ



సామగ్రి అందజేస్తున్న ఎడవల్లి కృష్ణ

కొత్తగూడెంరూరల్: యువత చెడుకు దూరంగా ఉండాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం మైలారం గ్రామంలోని యువకులకు వాలీబాల్, షెటిల్ బ్యాట్లు, నెట్, కాక్‌లను శనివారం ఎడవల్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. రాయల శాంతయ్య, సకినాల వెంకటేశ్వరరావు, బొమ్మిడి మల్లికార్జున్, అంతోటి పాల్, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ట్రాక్ షూట్లు పంపిణీ



ట్రాక్ షూట్లలో గురుకుల విద్యార్థులు

పాల్వంచరూరల్: గురుకుల విద్యార్థులకు సంస్థ ద్వారా వచ్చిన ట్రాక్ షూట్లను అందజేశారు. లక్ష్మీదేవిపల్లిలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలకు చెందిన 400 మంది విద్యార్థులకు శనివారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు, పేరెంట్స్ కమిటీ జిల్లా అధ్యక్షుడు పండగ పురుషోత్తం విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ పుల్లారెడ్డి, పేరెంట్స్ కమిటీ జనరల్ సెక్రటరీ రాయపుడి లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

పాల్వంచ: స్థానిక తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ (1535) కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా శనివారం క్యాలెండర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు ఎం.ఏ.వజీర్ మాట్లాడుతూ.. యాజమాన్యం పీఆర్‌సీ విడుదల చేయాలని, ఈ సమస్యపై యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ డి.రాధాకృష్ణ, పుట్టా నాగేశ్వరరావు, పి.రాము, అంబాల శ్రీను, నర్సింహారావు, గౌసుద్దీన్, మురళీ కృష్ణ, అక్కెనపల్లి వెంకటేశ్వర్లు, ధనయ్య, బాలాజీ నాయక్, పుల్లారావు పాల్గొన్నారు.

'మన ఊరు - మన బడి' తనిఖీ



పనులను పరిశీలిస్తున్న అధికారులు

టేకులపల్లి: మన ఊరు – మన బడి పథకంలో భాగంగా మండలంలో జరుగుతున్న నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలంగాణ స్టేట్ ఎడ్యుకేషన్ ఉమెన్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎస్ఇడబ్ల్యూఐడీసీ) చైర్మన్ ఆర్.శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మతో కలిసి మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించారు. ఇక్కడ జరుగుతున్న పనులను తనిఖీ చేశారు. జరిగిన, జరగబోయే పనులపై పలు సూచనలు చేశారు. సెక్టోరియల్ ఆఫీసర్ నాగేశ్వర్, సైదులు, సతీష్, ఎంఈఓ ఠాకూర్ రాంసింగ్, హెచ్ఎం బాణోతు లక్ష్మా పాల్గొన్నారు.

ఘనంగా పడిపూజ

టేకులపల్లి: మండల కేంద్రం దాసుతండాలోని ఎమ్మెల్యే నివాసంలో శనివారం ఘనంగా అయ్యప్పల పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే బాణోతు హరిప్రియ హరిసింగ్ నాయక్ దంపతులు అయ్యప్పలతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బిక్ష అందించారు. కార్యక్రమంలో బొమ్మెర్ల వరప్రసాద్, బాణోతు రామ, బాణోతు కిషన్, సురేందర్, పాపా, శివకృష్ణ, కాలె ప్రసాదరావు, బాణోతు రవి, జర్పుల లచ్చు, అంతోటి రాకేష్, కాలె అభినయ్, రంగా పాల్గొన్నారు.

కొత్త సంవత్సరానికి స్వాగతం

2022కు గుడ్ బై చెబుతూ నూతన సంవత్సరం 2023కు స్వాగతం పలుకుతూ ప్రజలు శనివారం అర్ధరాత్రి వరకు సంబురాలు చేసుకున్నారు. ప్రజలు కేక్‌లు, స్వీట్లు, పూలు, ముగ్గులు వేసేందుకు రంగులు కొనేందుకు తరలిరావడంతో మార్కెట్లన్నీ కిటకిటలాడాయి. పలు హోటళ్లలో రెండు బిర్యానీ ప్యాకెట్లకు ఒకటి ఫ్రీ అంటూ వాటితో పాటు థమ్సప్, మజాలను ఇస్తూ వినియోగదారులను ఆకర్షించారు. కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకునేందుకు యువత తరలిరావడంతో బేకరీ, స్వీట్ షాపుల వద్ద రద్దీ నెలకొంది. కేజీ కేక్ రూ.300 కాగా కొత్త సంవత్సరం ఆఫర్‌తో రూ.200కు అమ్మారు. ఇర కిలో మల్లెపూలు రూ.600, చామంతి పూలు కిలో రూ. 400, బంతిపూలు రూ.150 – 300కు అమ్మకాలు జరిపారు. చిన్నా పెద్ద తేడా లేకుండా అపార్టుమెంట్‌లో ఉండే ప్రజలు, వీధుల్లోకి వచ్చి కేక్ కట్ చేసి బంధుమిత్రులు, స్నేహితులతో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఇక సోషల్ మీడియా ద్వారా గ్రీటింగ్స్, వాట్సప్‌లో స్టేటస్‌లు, ఇన్‌స్టాగాంలో, ఫేస్‌బుక్‌లోనూ మెస్సేజ్‌లతో కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ రాత్రంతా సంతోషంగా గడిపారు. – సాక్షి నెట్‌వర్క్



ఇల్లెందు: మార్గదర్శిని స్కూల్‌లో సంబురాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ డీవీ



కొత్తగూడెంరూరల్: లక్ష్మీదేవిపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో..



కొత్తగూడెంఅర్బన్: శ్రీరాగా హైస్కూల్‌లో కేక్ కట్ చేస్తున్న విద్యార్థులు, యాజమాన్యం



సుజాతనగర్: కేక్‌లు అమ్ముతున్న దృశ్యం



కొత్తగూడెంటౌన్: బేకరీలో కేక్‌లు



కొత్తగూడెంటౌన్: స్వీట్ షాపు వద్ద...





టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో.., రాంపురం పంచాయతీ పాతతండా ప్రాథమిక పాఠశాలలో



కొత్తగూడెంటౌన్: రంగులు కొంటున్న మహిళలు



జూలూరుపాడు: రోడ్డుపై రంగుల అమ్మకం



ఇల్లెందు: మాంటిస్సోరి స్కూల్‌లో...



ఇల్లెందు: కేక్ కట్ చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నేతలు



సింగరేణి(కొత్తగూడెం): గని వద్ద కేట్ కట్ చేస్తున్న అధికారులు, యూనియన్ నాయకులు

ఏకాదశి ఉత్సవాల కరపత్రాలు ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

చుంచుపల్లి: శ్రీ సాయి సంఘ్ సేవా పరిరక్షణ పరివార్ సౌజన్యంతో జనవరి 2న బాబు క్యాంప్ రామాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఏర్పాటు చేసే మహా అన్నదాన కార్యక్రమ కరపత్రాలను ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు వాసం రామకృష్ణ దొర శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆ రోజున అయ్యప్ప, ఆంజనేయ, భవాని, శివదీక్షా పరులు, స్థానిక భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఏలేటి వెంకటేశ్వర్లు, కార్యదర్శి శ్రీరాం బలరాం, ఉపాధ్యక్షుల రాంబాబు, జి.అమర్‌సింగ్, ఏ.రామలింగేశ్వరరావు, ట్రెజరర్ శ్రీరామ్ సాయికిరణ్, ముఖ్యసలహాదారులు గురజాల వెంకటేశ్వరరావు, సలాది కృష్ణమూర్తి, పూరెల్ల పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

కొమరయ్య పోరాటం మరువలేనిది

పాల్వంచరూరల్: భూపోరాటంలో నిరుపేదలకు భూముల పంపిణీ కోసం కడదాకా నల్లబోతు కొమరయ్య చేసిన పోరాటం మరువలేనిదని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు గౌని నాగేశ్వరరావు అన్నారు. మండల పరిధి రెడ్డిగూడెం గ్రామానికి చెందిన న్యూడెమోక్రసీ నాయకులు నల్లబోతు కొమరయ్య(85) శనివారం మృతి చెందారు. ఈ సందర్భంగా కొమరయ్య మృతదేహాన్ని నాయకులు మోరె రవి, కుంజా కృష్ణ, బండ్ల వెంకటేశ్వర్లు, జక్కుల రాంబాబు, ఉమ, నల్లబోతు నాగయ్య, పానగంటి వెంకన్న, కొమ్ము కొమరయ్య, లింగయ్య, ఐలయ్య, తూము రాజులు, బాలకొమరయ్య, పాషా, చెన్నయ్య, శ్రీశైలం, రేణుక, సారక్క పాల్గొని సంతాపం తెలిపారు.

తడి, పొడి చెత్త సేకరణ చేయాలి



బహుమతులు అందిస్తున్న కమిషనర్ శ్రీకాంత్

పాల్వంచ: పట్టణంలో తడి, పొడి చెత్త సేకరణను సిబ్బంది చిత్తశుద్ధితో చేయాలని మున్సిపల్ కమిషనర్ సీహెచ్.శ్రీకాంత్ అన్నారు. శనివారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో తడి, పొడి చెత్త సేకరణ చేసే సిబ్బందితో సమావేశం నిర్వహించారు. గత సంవత్సర కాలంలో అంకితభావంతో పనిచేసిన సిబ్బందిని అభినందించి, బహుమతులు అందించారు.

మాట్లాడుతూ.. సిబ్బంది ఎక్కడా నిర్లక్ష్యం చేయరాదన్నారు. డీఆర్‌సీసీ సెంటర్‌కు తడి, పొడి చెత్తను తీసుకురావాలని చెప్పారు. ఎక్కడా ఫిర్యాదులు రాకుండా పనిచేయాలని, ఇబ్బందులు తలెత్తితే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. సమావేశంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్‌రావు, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ ఫరీద్, సిబ్బంది పాల్గొన్నారు.

ముక్కోటి విధులకు అధికారులు



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు

సూపర్‌బజార్(కొత్తగూడెం): ముక్కోటి విధుల నిర్వహణకు వెళ్తూ మండల పంచాయతీ అధికారులు శనివారం జిల్లా కలెక్టర్ అనుదీప్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి లక్కినేని రమాకాంత్, డీఆర్‌డీఓ మధుసూదన్‌రాజు, జెడ్పీ సీఈఓ మేరుగు విద్యాలత, భద్రాచలం డీఎల్‌పీఓ పవన్, కొత్తగూడెం డీఎల్‌పీఓ రమణారావు, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ముగ్గుల పోటీలు



ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

సుజాతనగర్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శ్రీవాణి నికేతన్ ప్రైవేట్ పాఠశాలలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు రంగురంగుల ముగ్గులను తీర్చిదిద్దారు. కరస్పాండెంట్ మల్లికార్జున శర్మ, ఉపాధ్యాయులు ప్రసన్న, జ్యోతి, నస్రీన్, శ్వేత, సరిత, జానకి, సింధు, వసంత, సురేఖ, మాధవి, శైలజ, స్రవంతి పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారుల నిరసన







ఇల్లెందు: రాస్తారోకో నిర్వహిస్తున్న అయ్యప్ప మాలధారులు, టేకులపల్లి: ధర్నా చేస్తున్న దృశ్యం, పాల్వంచ: ఎస్ఐ ప్రవీణ్‌కు వినతిపత్రం అందిస్తున్న స్వాములు

ఇల్లెందు: హిందుల ఆరాధ్య దైవం అయ్యప్పస్వామి జోలికి వస్తే సహించేది లేదని అయ్యప్పమాల ధారలు హెచ్చరించారు. బైరి రమేష్ వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం ఇల్లెందులో అయ్యప్ప స్వాములు ర్యాలీ నిర్వహించి బుగ్గవాగు మీద ధర్నా నిర్వహించారు. అనంతరం సీఐ రాజుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కొప్పురావురి భాస్కర్‌రావు, సదానందం, కోటేశ్వరరావు, భిక్షపతి, రవితేజ, రాందాస్, రాజు, సంతోష్ పాల్గొన్నారు.

టేకులపల్లి: అయ్యప్ప స్వామి, మాలధారులు, హిందూ దేవుళ్లపై బైరి నరేష్ అనే నాస్తికుడు చేసిన అనుచిత వ్యాఖ్యలపై టేకులపల్లిలో అయ్యప్ప మాలధారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం టేకులపల్లి సెంటర్‌లో స్వాములు ధర్నా నిర్వహించారు. అనంతరం టేకులపల్లి ఎస్ఐకి ఫిర్యాదు చేశారు. నరేష్‌ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నటరాజ్, మోహన్‌రావు, బలరాం, బాలు, మంగీలాల్, లక్ష్మీపతి, కిషన్, సూర్య పాల్గొన్నారు.

పాల్వంచ: అయ్యప్ప మాలధారులు, హిందువుల మనోభావాలు దెబ్బతినేలా వ్యాఖ్యలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బైరి నరేష్, ఆయన అనుచరులను కఠినంగా శిక్షించాలని కోరుతూ శనివారం అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. దేవాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం ఎస్ఐ ప్రవీణ్‌ను కలిసి వినతిపత్రం అందించారు. పూజారి బృందావనం నర్సింహమూర్తి, కమిటీ సభ్యులు బండెల శ్రీనివాస్, కనగాల రాంబాబు, నాగేందర్, రాజలింగం పాల్గొన్నారు.

సుజాతనగర్: అయ్యప్పస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అయ్యప్పలు, హిందూ భక్తుల ఆధ్వర్యంలో శనివారం స్థానిక అయ్యప్ప ఆలయం నుంచి పోలీస్‌స్టేషన్ వరకు ప్రదర్శన చేపట్టారు. ఆలయ పూజారులు జనార్దన్ శర్మ, మండే నరసింహారావు, మండే వెంకట రామారావు, గోని రాములు, కనక మౌలాలి, మల్లికార్జున్, చెరుకూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతికి బస్సు సర్వీసు

చుంచుపల్లి: కొత్తగూడెం నుంచి తిరుపతికి వెళ్లాలంటే కొత్తగూడెం, పాల్వంచ పరిసర ప్రాంతాల భక్తులు కొత్తగూడెం డిపో నుంచి బస్సు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో శనివారం సాక్షిలో ప్రచురితమైన 'స్వామీ..నీ కోవెలకు చేరేదెలా'? అనే కథనానికి ఆర్టీసీ అధికారులు స్పందించారు. కొత్తగూడెం– తిరుపతికి ఇటీవల డిపోకు వచ్చిన కొత్త సూపర్ లగ్జరీ బస్సును కేటాయించినట్లు డిపో మేనేజర్ బాణాల వెంకటేశ్వరరావు శనివారం తెలిపారు. రెండు, మూడు రోజుల్లో సర్వీసును ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.

సాక్షి ఎఫెక్ట్..

మరమ్మతులు

చుంచుపల్లి: సాక్షాత్తూ చుంచుపల్లి 'తహసీల్దార్ కార్యాలయం ఎదుటే కంపు'అని శుక్రవారం సాక్షిలో ప్రచురితమైన కథనానికి గ్రామ పంచాయతీ అధికారులు వెంటనే స్పందించారు. శనివారం అధికారులు, సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన అక్కడ మరమ్మతులను చేపట్టారు. భారీ మురుగు గుంతలకు కారణమైన పైపులైన్లను బయటకు తీసి మరమ్మతులు చేపట్టారు. ఈ గుంతల్లో నీరు నిలిచి పందులు చేరడంతో ఆ ప్రాంతంలో దుర్వాసన వెదజల్లుతోందని పంచాయతీ సిబ్బంది మరమ్మతులతో ఆ సమస్య ఇక పరిష్కారం కానుందని స్థానికులు హర్ష వ్యక్తం చేశారు.

వితరణ



బారికేడ్లను పరిశీలిస్తున్న ఈఓ రజినికుమారి

పాల్వంచ: పట్టణంలో భజన మందిరంలోని శ్రీ రామాలయంలో ఆలయ మాజీ ధర్మకర్త గురవయ్య క్యూలైన్ కోసం బారికేడ్లను వితరణగా అందజేశారు. తండ్రి ప్రేమయ్య జ్ఞాపకార్థం రూ.40వేలతో ఈ ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా శనివారం ఆలయ ఈఓ రజినికుమారి ప్రారంభించారు. గురవయ్యను అభినందించారు. కార్యక్రమంలో మాజీ ధర్మకర్త ప్రకాష్, ఆలయ పూజారి గోపాల కృష్ణమాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోడు పట్టాలకు సమష్టిగా ఉద్యమిద్దాం



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

ఇల్లెందురూరల్: పోడు భూములకు పట్టాలు ఇచ్చే వరకు సమష్టిగా ఉద్యమిద్దామని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు. సుదిమళ్ల గ్రామపంచాయతీ కొత్తూరు గ్రామంలో న్యూడెమోక్రసీ నుంచి పలువురు శనివారం ప్రజాపంథాలో చేరారు. వారికి ప్రజాపంథా రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ఎర్ర కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా పోరుబాటలో పయనించాలని కోరారు. కార్యక్రమంలో నాయిని రాజు, బుర్ర వెంకన్న, ఆజ్మీర బిచ్చా, వజ్జ మధు, వజ్జ నాగరాజు, తోలం సత్యం, వజ్జ లక్ష్మయ్య, కొరస రాధిక, సమ్మక్క, సుక్కమ్మ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

తప్పుదోవ పట్టించేందుకే వర్గపోరు



మాట్లాడుతున్న యెర్రా కామేష్

కొత్తగూడెంఅర్బన్: ప్రజా సమస్యలను పరిష్కరించకుండా ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే అధికార పార్టీ నాయకులు వర్గపోరు నాటకాలాడుతున్నారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ విమర్శించారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. మున్సిపల్ చట్టానికి విరుద్ధంగా అధికార పార్టీ కౌన్సిలర్ల భర్తలు కాంట్రాక్టర్ల అవతారం ఎత్తి, రెండు వర్గాలుగా విడిపోయి ప్రజాధనాన్ని దోచుకుంటూ.. పట్టణ ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకే ఒకరిపై ఒకరు విమర్శలను చేసుకుంటున్నారని ఆరోపించారు. ఇది ఆర్థిక లావాదేవీల పోరాటమే తప్ప, ఇది ప్రజా సమస్యలపై పోరాటం కాదని విమర్శించారు. ఏనాడైనా మున్సిపల్ కార్మికులు చనిపోయినప్పుడు సంతాపం ప్రకటించని కౌన్సిల్ సమావేశంలో నిన్న మున్సిపాలిటీకి సంబంధం లేని మంత్రి కేటీఆర్ మామ చనిపోతే సంతాపం ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో నాగుల రవికుమార్, మాలోత్ వీరు నాయక్, ఆట శ్రీకాంత్, వంగా రవిశంకర్, శివానంద్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక నాయకులు నోరు విప్పాలి



మాట్లాడుతున్న యాకూబ్ షావలీ

సింగరేణి(కొత్తగూడెం): కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై జేబీసీసీఐ సంఘాలు 11వ వేజ్‌బోర్డ్ చర్చల్లో ఒత్తిడి తేవాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ యాకూబ్ షావలీ కోరారు. శనివారం కొత్తగూడెంలోని ఇఫ్టూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ డిమాండ్‌తో కాంట్రాక్ట్ కార్మికులు జనవరి 1, 2, 3 తేదీల్లో నల్లబ్యాడ్జిలతో నిరసన తెలపాలని సూచించారు. 2013 నుంచి సింగరేణిలో హెచ్‌పీసీ వేతనాలు అమలు చేయాలని, అదేవిధంగా ఏరియర్స్ ఇప్పించాలని జాతీయ కార్మిక సంఘాల నాయకులను కోరారు. కార్యక్రమంలో ఇఫ్టూ కోశాధికారి డి.ప్రసాద్, రీజియన్ కార్యదర్శి పెద్దబోయిన సతీష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.మధుసూదన్‌రెడ్డి, ఎం.చంద్రశేఖర్, జాన్, గౌస్, వెంకటబాయి, రాజశేఖర్, అశోక్, మంజు, కృష్ణ, మరియ, శరత్, రమేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో శస్త్రచికిత్సలు



ఆపరేషన్ థియేటర్‌లో డాక్టర్ సింధు, సిబ్బంది

ఇల్లెందు: ఇల్లెందు ప్రభుత్వాస్పత్రిలో కుటుంబ నియంత్రణ, ప్రసవ ఆపరేషన్లు ప్రారంభమయ్యాయి. గైనకాలజిస్ట్ డాక్టర్ సింధు ఆధ్వర్యంలో శనివారం ఇల్లెందు మండలం సువర్ణాపురం గ్రామానికి చెందిన గర్భిణీ సూర్ణపాక కృష్ణవేణికి ఆపరేషన్ నిర్వహించారు. తల్లీబిడ్డలు క్షేమంగా ఉన్నారు. అదే విధంగా నిజాంపేటకు చెందిన కె.ఛాయాదేవి, టి.యమునలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేశారు. ఇల్లెందు ప్రభుత్వాస్పత్రి రెండు నెలల క్రితం వైద్య విధాన పరిషత్‌కు మారిన విషయం విధితమే. ఆరుగురు ప్రత్యేక వైద్య నిపుణులను నియమించారు. డాక్టర్ సింధూను ఆర్ఎంఓ డాక్టర్ హర్షవర్ధన్, సూపరింటెండెంట్ డాక్టర్ శిరీష్, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే హరిప్రియ అభినందించారు.